

వేడుకలకు హాజరవుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్



బతుకమ్మతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుటుంబీకులు



కూకట్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కూకట్‌పల్లి ఎమ్మెల్యే సతీమణితో వివేకానగర్ కార్పొరేటర్ రోజాదేవి



మోతీనగర్ పరిధిలోని అవంతీనగర్ ఈస్ట్‌లో బతుకమ్మ వేడుకల్లో మహిళల సందడి



బతుకమ్మతో కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్య నారాయణ కుటుంబీకులు



బతుకమ్మతో మాధవరం మనుమరాలు ఐరా



కూకట్‌పల్లి శ్రీ దాసాంజనేయ ఆలయం వద్ద ఎత్తైన సద్దుల బతుకమ్మలను పేర్చి ఆడుతున్న మహిళలు



కూకట్‌పల్లిలో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మహిళ



ఆల్విన్‌కాలనీ డివిజన్ శిల్ప బృందావన్ కాలనీలో..



హైదర్‌నగర్ పరిధిలో వేడుకల్లో మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళరావు

ఒక్కేసి పువ్వేసి చందమామ..

- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- కూకట్‌పల్లిలో అంబరాన్నంటిన సంబరాలు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రకృతిని పూజించే సంస్కృతి తెలంగాణకే సొంతం.. పూలనే దేవతగా కొలిచే భక్తితత్వం ఇక్కడి మట్టిమనుషుల సొంతం. తమ భక్తిని ఇష్టాన్ని జానపదాలతో తెలుపుతూ సాగే సాహిత్యమే ఇక్కడి జనజీవనాన్ని స్తంభింపజేస్తుంది. బతుకమ్మ సంబరాలు పల్లె పట్నం తేడా లేకుండా రాష్ట్రమంతటా జోరుగా కొనసాగుతోంది. కూకట్‌పల్లిలో ఎక్కడా లేని విధంగా పెత్తర అమావాస్యకు ముందురోజే ప్రారంభమైన బతుకమ్మ వేడుకలు సోమవారం సద్దుల బతుకమ్మతో ముగుస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోనే కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకలు యేటా అత్యంత వైభవంగా కొనసాగుతాయి. ఈసారి కూడా రంగధాముని చెరువు వద్ద బతుకమ్మ నిమజ్జనాలు జరుపుకుంటున్నారు. వేలాది మంది మహిళలు, యువతులు, చిన్నారులు, కూకట్‌పల్లి వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బతుకమ్మతో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జీ మాధవరం కాంతారావు



బతుకమ్మతో కూకట్‌పల్లి బీజేపీ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కుటుంబ సభ్యులు



ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ ఇంటి బతుకమ్మతో కుర్మయ్య కొండలరావు కుటుంబ సభ్యులు

సీసీ రోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కాలనీలో రూ.60లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. విజయదశమి నేపథ్యంలో ట్రాఫిక్ తక్కువగా ఉందని, త్వరితగతిన రోడ్డు పనులు పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నాగిరెడ్డి



ఫలితాల అనంతరం నాగిరెడ్డిని సన్మానించిన కాలనీవాసులు

ఫతేనగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అధ్యక్షుడిగా పట్లోళ్ల నాగిరెడ్డి గెలుపొందారు. మొత్తం 660 మంది ఓటింగ్‌లో పాల్గొనాల్సి ఉండగా 600 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీటిలో 8 చెల్లకుండా పోయాయి. ఫలితాల్లో నాగిరెడ్డి ప్యానెల్‌కు 318 ఓట్లు రాగా, ప్రత్యర్థి భిక్షపతికి 274 ఓట్లు రావడంతో 44 ఓట్ల మెజారిటీతో నాగిరెడ్డి విజయం సాధించారు. నాగిరెడ్డి ప్యానెల్‌లో నాగేశ్వర్‌రావు, రాజు, నరేశ్, శ్రీనివాస్, రాంబాబు, పెద్దబాబు, లలితాయాదవ్, కే.అపర్ణ ఉన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ.. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా 19 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నామన్నారు. కాలనీలో దసరా వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

సమాజ నిర్మాణంలో ఆర్ఎస్ఎస్‌ది కీలక పాత్ర

ఆర్ఎస్ఎస్ సంభాక్ ప్రచారకర్త నవీన్

బాలానగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) కీలక పాత్ర పోషిస్తోందని ఆర్ఎస్ఎస్ సంభాక్ ప్రచారకర్త ప్రముఖ్ మరసనపల్లి నవీన్ అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాలానగర్ ఎస్ఎంఆర్ క్యాపిటల్ బిల్డింగ్ బాంక్విట్ హాలులో ఏర్పాటు చేసిన శతాబ్ది వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. 1925లో ఆవిర్భవించిన ఆర్ఎస్ఎస్ సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషించిందన్నారు. పంచపరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకురావచ్చని ఆయన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు సూచించారు. 15 రోజులుగా ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల కోసం పని చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు. కార్యక్రమంలో నగర సహ కార్యవాహక సభ్యుడు రాజేంద్రప్రసాద్, బస్తీ ప్రముఖ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదుల వెల్లువ

గచ్చిబౌలి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు వెల్లువలా వచ్చాయి. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని అంజయ్యనగర్‌లో రోడ్డును అక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని పలుమార్లు టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని అంజయ్యనగర్‌కు చెందిన ఆంజనేయులుసాగర్ ఉపకమిషనర్ ప్రశాంతి దృష్టికి తీసుకువచ్చాడు. పాపిరెడ్డికాలనీలో ఓ వ్యక్తి లింకురోడ్డును ఆక్రమించి ప్రహరీ నిర్మించాడని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బద్దం కొండల్‌రెడ్డి ఫిర్యాదు చేశాడు. రాఘవేంద్రకాలనీలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉపకమిషనర్ ప్రశాంతి మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు వస్తున్నాయని, చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు బదిలీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

చందానగర్ సర్కిల్ పరిధిలో..

చందానగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చందానగర్ మున్సిపల్ సర్కిల్-21 ఉపకమిషనర్ శశిరేఖ అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని మాదాపూర్, హఫీజ్‌పేట్, మియాపూర్, చందానగర్ డివిజన్‌ల నుంచి టౌన్‌ప్లానింగ్-2, రెవెన్యూ-1, విద్యుత్-1, శానిటేషన్-1,ఇంజనీరింగ్-1 చొప్పున ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈఈ దుర్గాప్రసాద్, ఏఎంసీ కర్ణన్, ఏఎంహెచ్ఓ రవి తదితరులు ఉన్నారు.



అక్రమ నిర్మాణాలపై డీసీకి ఫిర్యాదు చేస్తున్న రాఘవేంద్రకాలనీ వాసులు

బతుకమ్మ వేడుకలో అపశృతి

- హైటెన్షన్ వైర్లకు చేతులు తాకడంతో ముగ్గురికి గాయాలు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో ఎత్తైన బతుకమ్మలు తయారుచేయడం అనవాయితీగా వస్తోంది. ప్రత్యేకించి సద్దుల బతుకమ్మ రోజు ఎత్తైన బతుకమ్మలను తయారుచేసి వాటిని ట్రాలీలో పెట్టి బతుకమ్మలు ఆడిన అనంతరం రంగధాముని చెరువులో నిమజ్జనం చేస్తారు. ఈసారి జరుగుతున్న బతుకమ్మ వేడుకలో అపశృతి చోటుచేసుకుంది. కూకట్‌పల్లిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ నుంచి నల్లచెరువు వైపు అతిపెద్ద బతుకమ్మ ట్రాలీలో తీసుకువెళ్తున్నారు. బతుకమ్మ చుట్టూ ఇనుప రాడ్లు ఉండటంతో హైటెన్షన్ వైరు తగలడంతో ట్రాలీలో ఉన్న ముగ్గురి చేతులకు శరీరానికి పలుచోట్ల గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కూకట్‌పల్లిలో ఏనాడూ ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోలేదని ఈసారి ఇలా అవడంతో స్థానికులు ఇదే విషయంపై చర్చించుకుంటున్నారు.



హైటెన్షన్ రోడ్డులో ట్రాలీలో తీసుకువెళ్తున్న బతుకమ్మ



హైటెన్షన్ వైరు తగలడంతో వ్యక్తికి గాయాలు

తండ్రి వాచ్‌మన్‌గా పనిచేసే అపార్టుమెంట్‌లో కొడుకు దొంగతనాలు

- నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు



రికవరీ చేసిన ఆభరణాలతో పోలీసులు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో తండ్రి వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తుండగా కొడుకు అదే అపార్టుమెంటులో దొంగతనాలు చేస్తూ ఏడాది కాలంగా పోలీసులకు సవాల్ విసిరిన కేసును కూకట్‌పల్లి పోలీసులు ఛేదించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం కూకట్‌పల్లి పీఎస్‌లో ఏసీపీ రవికిరణ్ రెడ్డి, ఎస్‌హెచ్ఓ కే.వి.సుబ్బారావు, డీఐ కొండల్‌రావుతో కలిసి డీసీపీ సురేష్ కుమార్ వివరాలను వెల్లడించారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన యోగేష్ దాకన్ బాలాజీ నిలయం అపార్టుమెంటుకు వాచ్‌మెన్‌గా నాలుగేళ్లుగా పనిచేస్తున్నాడు. అతని కుమారుడు ఆర్యన్ యోగేష్(19) గత ఏడాది అదే అపార్టుమెంటులో 3వ ఫ్లోర్‌లో 29 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించాడు. మూడు రోజుల క్రితం రెండో అంతస్తులో బంగారు ఆభరణాలు పోయినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం 8:30 గంటలకు ఉషా ముళ్లపూడి కమాన్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉండటంతో యోగేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి ప్యాంటు జేబులో ఆభరణాలను కొనుగొన్నారు. వెంటనే పీఎస్‌కు తరలించి విచారించగా గతంలో కూడా దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడు. దీంతో నిందితుడి నుంచి 29 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.30 లక్షల వరకు ఉంటుందని డీసీపీ తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు. ఓ కారు, డిజిటల్ కెమెరా దొంగలను సైతం పోలీసులు రిమాండుకు తరలించారు.

కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



నియామకపత్రాలు అందుకుంటున్న నూతన కమిటీ సభ్యులు

హైదర్‌నగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ వివేకానందనగర్ డివిజన్ కమలాప్రసన్న వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి ఎం.జనార్దన్ సంక్షేమ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అధ్యక్షుడిగా శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా రమణారావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్‌వీ చలమయ్య, కోశాధికారిగా జి.వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎం.కనకచంద్రం, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం.శేఖర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని స్థానికులు ఘనంగా సత్కరించారు. అందరూ కలిసికట్టుగా కాలనీ సమస్యలు పరిష్కరించుకోవడంతో పాటు అభివృద్ధికి కృషిచేస్తామని వారు పేర్కొన్నారు.



మూసాపేటలో అమ్మవారికి పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



అమ్మవారిని దర్శించుకున్న మూసాపేట మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్



ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారికి పూజలు చేస్తున్న ఆంధ్రజ్యోతి సర్క్యులేషన్ విభాగం సీనియర్ డీజీఎం ప్రసాద్‌తో డీజీఎంలు, ప్రింటింగ్ ప్రెస్ సిబ్బంది



బాలానగర్‌లో అమ్మవారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

అంతటా జగన్మాత స్మరణ..!



ఏఎస్‌రాజునగర్‌లో అమ్మవారి పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు

కూకట్‌పల్లి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూసాపేటలో పలు మండపాల్లో అమ్మవారిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్ దర్శించుకున్నారు.

ఏఎస్‌రాజు నగర్‌లో..

హైదర్‌నగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ ఏఎస్ రాజు నగర్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో అమ్మవారిని సోమవారం సరస్వతీదేవిగా అలంకరించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

రాజీవ్‌గాంధీ నగర్‌లో..

బాలానగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రశాంత్‌నగర్ రాజీవ్ గాంధీ నగర్‌లోని ఆంధ్రజ్యోతి ప్రింటింగ్ ప్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో శరన్నవరాత్రి పూజలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం జరిగిన పూజల్లో ఆంధ్రజ్యోతి సర్క్యులేషన్ విభాగం సీనియర్ డీజీఎం వీవీఆర్‌కే ప్రసాద్, డీజీఎం ఎస్ఎస్ఆర్‌డీ మూర్తి, మేనేజర్ కృష్ణారావు, డీజీఎం ఎం.రవి, ప్రింటింగ్ ప్రెస్ ప్రొడక్షన్ డీజీఎం రామ్‌ప్రసాద్, ప్రింటింగ్ ప్రెస్ సిబ్బంది పాల్గొన్నారు.



బాలానగర్‌లో అమ్మవారి పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత సత్యం శ్రీరంగం



ఫతేనగర్ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన నవరాత్రి వేడుకల్లో పాల్గొని పూజలు చేసిన కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



ఫిరోజ్‌గూడ దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య



అమ్మవారి పూజల్లో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



ఎస్కీలో స్వచ్ఛ్ హీ సేవ కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్ రామేశ్వరరావు, సిబ్బంది, విద్యార్థులు

స్వచ్ఛభారత్ ఉద్యమం నిరంతరంగా సాగాలి

● ఎస్కీ డైరెక్టర్ జి.రామేశ్వర్‌రావు

రాయదుర్గం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ 150వ జయంతి సందర్భంగా 2014లో భారత ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ భారత్ ఉద్యమం నిరంతరంగా సాగాల్సిన అవసరం ఉందని ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్‌రావు అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాలలో (ఎస్కీ) స్వచ్ఛ్ హీ సేవ-2025ను పురస్కరించుకుని కళాశాల ఆవరణలో స్వచ్ఛ్ హీ సేవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడాదిలో ఒకసారి కాకుండా ప్రతినెలా ఏదో ఒక రోజు పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకున్నప్పుడు స్వచ్ఛత సహజంగానే ఏర్పడుతుందన్నారు. కళాశాలలు, కార్యాలయాలల్లో సిబ్బంది తమ పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

సీసీ రోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ ఆదిత్యనగర్ కాలనీలో రూ.60లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. విజయదశమి నేపథ్యంలో ట్రాఫిక్ తక్కువగా ఉందని, త్వరితగతిన రోడ్డు పనులు పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.



నియామకపత్రాలు అందుకుంటున్న నూతన కమిటీ సభ్యులు

కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

హైదర్‌నగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ వివేకానందనగర్ డివిజన్ కమలాప్రసన్న వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి ఎం.జనార్దన్ సంక్షేమ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అధ్యక్షుడిగా శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా రమణారావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్‌వీ చలమయ్య, కోశాధికారిగా జి.వెంకటరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఎం.కనకచంద్రం, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం.శేఖర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని స్థానికులు ఘనంగా సత్కరించారు. అందరూ కలిసికట్టుగా కాలనీ సమస్యలు పరిష్కరించుకోవడంతో పాటు అభివృద్ధికి కృషిచేస్తామని వారు పేర్కొన్నారు.

1, 2 తేదీల్లో సాయిదత్త గణపతి ఆలయంలో విజయదశమి వేడుకలు

హైదర్‌నగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): విజయదశమి వేడుకలను పురస్కరించుకుని గచ్చిబౌలిలోని సాయిదత్త గణపతి దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. అక్టోబరు 1న మహార్నవమి సందర్భంగా అన్నప్రసాద వితరణ, సాయంత్రం బతుకమ్మ వేడుకలు, 2వ తేదీ విజయదశమి సందర్భంగా సాయిబాబా, గణపతికి, దత్తాత్రేయ స్వామికి పంచామృతాభిషేకం, లక్ష పుష్పార్చన, హారతి, అన్నప్రసాద వితరణ, సాయంకాలం జమ్మిపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



రికవరీ చేసిన ఆభరణాలతో పోలీసులు


తండ్రి వాచ్‌మెన్‌గా పనిచేసే అపార్టుమెంట్‌లో కొడుకు దొంగతనాలు

● నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో తండ్రి వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తుండగా కొడుకు అదే అపార్టుమెంటులో దొంగతనాలు చేస్తూ ఏడాది కాలంగా పోలీసులకు సవాల్ విసిరిన కేసును కూకట్‌పల్లి పోలీసులు ఛేదించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సోమవారం కూకట్‌పల్లి పీఎస్‌లో ఏసీపీ రవికిరణ్ రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ కే.వి.సుబ్బారావు, డీఐ కొండల్‌రావుతో కలిసి డీసీపీ సురేష్ కుమార్ వివరాలను వెల్లడించారు. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన యోగేష్ దాకన్ బాలాజీ నిలయం అపార్టుమెంటుకు వాచ్‌మెన్‌గా నాలుగేళ్లుగా పనిచేస్తున్నాడు. అతని కుమారుడు ఆర్యన్ యోగేష్(19) గత ఏడాది అదే అపార్టుమెంటులో 3వ ఫ్లోర్‌లో 29 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించాడు. మూడు రోజుల క్రితం రెండో అంతస్తులో బంగారు ఆభరణాలు పోయినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం 8:30 గంటలకు ఉషా ముళ్లపూడి కమాన్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఉండటంతో యోగేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి ప్యాంటు జేబులో ఆభరణాలను కొనుగొన్నారు. వెంటనే పీఎస్‌కు తరలించి విచారించగా గతంలో కూడా దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడు. దీంతో నిందితుడి నుంచి 29 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.30 లక్షల వరకు ఉంటుందని డీసీపీ తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు. ఓ కారు, డిజిటల్ కెమెరా దొంగలను సైతం పోలీసులు రిమాండుకు తరలించారు.



ఎంఐజీ రామాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో సరస్వతీ అలంకరణలో అమ్మవారు




బీహెచ్ఈఎల్ సరస్వతీ దేవి ఆలయంలో అమ్మవారు



నరసింహ క్షేత్రంలో సరస్వతీదేవిగా అమ్మవారు



సరస్వతీదేవిగా పూజలందుకున్న పెద్దమ్మతల్లి



వేముకుంట మహాశక్తి ఆలయంలో సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారు



సరస్వతీదేవి అలంకరణలో పోచమ్మతల్లి



శిల్పా ఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో సరస్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

సరస్వతీ దేవికి ఘన పూజలు

భెల్‌కాలనీ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూల నక్షత్రం సందర్భంగా భెల్ టౌన్‌షిప్ ఎల్‌ఐజీలోని కనకదుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని సోమవారం సరస్వతీదేవిగా అలంకరించి విశేష పూజలు చేశారు. వందలాది మంది విద్యార్థులతో అమ్మవారికి పూజలు నిర్వహించగా, భెల్ టౌన్‌షిప్ పరిసర ప్రాంతాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. టౌన్‌షిప్‌లోని యోగేశ్వరస్వామి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. కాలనీలోని జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో మూల నక్షత్రం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాసాలు చేశారు. ఎంఐజీ కాలనీలోని రామాలయం, పోచమ్మ తల్లి ఆలయం, పెద్దమ్మతల్లి దేవాలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. విద్యుత్‌నగర్‌లోని గాయత్రీదేవి ఆలయం, వేముకుంటలోని మహాశక్తి లలితా పోచమ్మ దేవాలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. పలు ఆలయాల్లో మహిళలు సామూహిక కుంకుమార్చనలు చేశారు.



ఏఎస్‌రాజునగర్‌లో అమ్మవారి పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు

గోకుల్ ఫ్లాట్స్‌లో..

మియాపూర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్ గోకుల్ ఫ్లాట్స్‌లోని మోగా పోలీస్ అపార్ట్‌మెంట్, ఆదిత్య ఫార్చ్యూన్‌హిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానికులు, నాయకులు పాల్గొన్నారు.



గోకుల్ ఫ్లాట్స్‌లో అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు



గచ్చిబౌలి ఎన్టీఆర్‌నగర్‌లో అమ్మవారి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



చందానగర్ డివిజన్ గంగారం పెద్ద చెరువు కోనేరు వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి



శేరిలింగంపల్లి సురభీకాలనీలో బతుకమ్మ ఆడుతున్న బీజేపీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు గోదావరిఅంజిరెడ్డి

వైభవంగా బతుకమ్మ సంబరాలు



గచ్చిబౌలి టీఎన్‌జీఓ కాలనీలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మహిళలు



కూకట్‌పల్లిలో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మహిళ

గచ్చిబౌలి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రకృతితో మానవ అనుబంధాన్ని గుర్తుచేసే పండుగ బతుకమ్మ అని బీజేపీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు గోదావరిఅంజిరెడ్డి అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ సురభీకాలనీలో నిర్వహించిన బతుకమ్మ వేడకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అన్నారు. మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, భక్తి మొదలైన అంశాలను పాటల రూపంలో ఆలపించే అద్భుత ఘట్టం బతుకమ్మ అన్నారు. కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకులు రాధామూర్తి, పద్మ, రేణుక, మహేశ్వరి, వినీతసింగ్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

శ్రీరాంనగర్ ఏ-బ్లాక్‌లో..

కొండాపూర్ శ్రీరాంనగర్ ఏ-బ్లాక్‌లో కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు, డివిజన్ కాంగ్రెస్ నాయకుడు బలరాంయాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. మహిళలు పెద్దఎత్తున పాల్గొని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సంబరాలు చేసుకున్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మండల అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు.

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదుల వెల్లువ

గచ్చిబౌలి, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు వెల్లువలా వచ్చాయి. శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని అంజయ్యనగర్‌లో రోడ్డును అక్రమించి నిర్మాణాలు చేస్తున్నారని పలుమార్లు టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని అంజయ్యనగర్‌కు చెందిన ఆంజనేయులుసాగర్ ఉపకమిషనర్ ప్రశాంతి దృష్టికి తీసుకువచ్చాడు. పాపిరెడ్డికాలనీలో ఓ వ్యక్తి లింకురోడ్డును ఆక్రమించి ప్రహరీ నిర్మించాడని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బద్దం కొండల్‌రెడ్డి ఫిర్యాదు చేశాడు. రాఘవేంద్రకాలనీలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉపకమిషనర్ ప్రశాంతి మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు వస్తున్నాయని, చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు బదిలీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలపై డీసీకి ఫిర్యాదు చేస్తున్న రాఘవేంద్రకాలనీ వాసులు

చందానగర్ సర్కిల్ పరిధిలో..

చందానగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చందానగర్ మున్సిపల్ సర్కిల్-21 ఉపకమిషనర్ శశిరేఖ అన్నారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని మాదాపూర్, హఫీజ్‌పేట్, మియాపూర్, చందానగర్ డివిజన్‌ల నుంచి టౌన్‌ప్లానింగ్-2, రెవెన్యూ-1, విద్యుత్-1, శానిటేషన్-1, ఇంజనీరింగ్-1 చొప్పున ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, డీఈఈ దుర్గాప్రసాద్, ఏఎంసీ కర్ణన్, ఏఎంహెచ్ఓ రవి తదితరులు ఉన్నారు.



ఫలితాల అనంతరం నాగిరెడ్డిని సన్మానించిన కాలనీవాసులు

భరత్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నాగిరెడ్డి

ఫతేనగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అధ్యక్షుడిగా పట్లోళ్ల నాగిరెడ్డి గెలుపొందారు. మొత్తం 660 మంది ఓటింగ్‌లో పాల్గొనాల్సి ఉండగా 600 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీటిలో 8 చెల్లకుండా పోయాయి. ఫలితాల్లో నాగిరెడ్డి ప్యానెల్‌కు 318 ఓట్లు రాగా, ప్రత్యర్థి భిక్షపతికి 274 ఓట్లు రావడంతో 44 ఓట్ల మెజారిటీతో నాగిరెడ్డి విజయం సాధించారు. నాగిరెడ్డి ప్యానెల్‌లో నాగేశ్వర్‌రావు, రాజు, నరేశ్, శ్రీనివాస్, రాంబాబు, పెద్దబాబు, లలితాయాదవ్, కే.అపర్ణ ఉన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ.. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా 19 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నామన్నారు. కాలనీలో దసరా వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.



ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

సమాజ నిర్మాణంలో ఆర్ఎస్ఎస్‌ది కీలక పాత్ర

● ఆర్ఎస్ఎస్ సంభాక్ ప్రచారకర్త నవీన్

బాలానగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సమాజ నిర్మాణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) కీలక పాత్ర పోషిస్తోందని ఆర్ఎస్ఎస్ సంభాక్ ప్రచారకర్త ప్రముఖ్ మరసనపల్లి నవీన్ అన్నారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాలానగర్ ఎస్ఎంఆర్ క్యాపిటల్ బిల్డింగ్ బాంక్వెట్ హాలులో ఏర్పాటు చేసిన శతాబ్ది వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. 1925లో ఆవిర్భవించిన ఆర్ఎస్ఎస్ సమాజ నిర్మాణంలో కీలక భూమిక పోషించిందన్నారు. పంచపరివర్తన ద్వారా సమాజంలో గొప్ప మార్పులు తీసుకురావచ్చని ఆయన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు సూచించారు. 15 రోజులుగా ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల కోసం పనిచేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.



వాక్‌థాన్‌లో పాల్గొన్న వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది

ఉత్సాహంగా 2కే వాక్‌థాన్

● ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో..

భెల్‌కాలనీ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా చందానగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు గుండె జబ్బులు, నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. జాతీయ రహదారిపై 2కే వాక్‌థాన్ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమాన్ని రామచంద్రాపురం ఇన్‌స్పెక్టర్ జి.జగన్నాథ్, ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్.రవీంద్ర, యూనిట్ హెడ్ మల్లేష్ ప్రారంభించి మట్లాడుతూ.. ప్రతిరోజూ తప్పనిసరిగా గంట పాటు వ్యాయామం చేయాలని, హృదయ సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోషకాహారం తీసుకోవాలని సూచించారు. నిత్యం వ్యాయామం, యోగా, నడక వల్ల రోగాలు దరిచేరవన్నారు.

పవర్‌లిఫ్టింగ్ రెఫరీగా రేఖ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): వచ్చే నవంబరు 5వ తేదీ నుంచి 11 వరకు దక్షిణాఫ్రికాలో జరిగే ప్రపంచ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌కు వెటరన్ లిఫ్టర్ ఇంటూరి రేఖ రెఫరీగా ఎంపికైంది. రేఖ గతంలో ఒకసారి ప్రపంచ, 15 సార్లు జాతీయ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ టైటిళ్లను దక్కించుకోవడం విశేషం. బీరంగూడకు చెందిన రేఖ ప్రస్తుతం స్థానికంగా పవర్‌లిఫ్టింగ్ అకాడమీని నిర్వహిస్తూ పలువురు యువ లిఫ్టర్లకు శిక్షణ ఇస్తోంది.



రేఖ



నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మైండ్ స్పేస్ వద్ద బీఆర్ఎస్ నేతల నిరసన

● అరెస్టు చేసిన పోలీసులు

రాయదుర్గం, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మెట్రో రెండో దశ రద్దుకు నిరసనగా బీఆర్ఎస్ అధిష్టానం పిలుపుమేరకు పార్టీ సీనియర్ నాయకులు కార్తీకరెడ్డి, కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో నాయకులు సోమవారం గచ్చిబౌలి మైండ్ స్పేస్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. దీంతో అక్కడకు చేసుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ ఐటీ కారిడార్ నుంచి తమ ప్రాంతం ద్వారా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు మెట్రో సౌకర్యం కల్పించే ప్రయత్నం చేశారన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జ్ సిటీ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నియోపోలీస్ వరకు మాత్రమే మెట్రోను ప్రతిపాదించడం విడ్డూరమన్నారు. మళ్లీ తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్‌లోనే మెట్రో రైలు సౌకర్యం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

మరో యువకుడికి తీవ్రగాయాలు

జీడిమెట్ల, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): క్రికెట్‌మ్యాచ్ చూసి అర్ధరాత్రి బైక్‌పై వేగంగా వెళ్తున్న ఇద్దరు యువకులు డివైడర్‌ను ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలుకాగా ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. జీడిమెట్ల పోలీసుల వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ రుక్మిణీ ఎస్టేట్, ప్రకృతి వనం అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న బోయనాగరాజు కుమారుడు బోయ రాజ్‌గౌరవ్(19) గండిమైసమ్మ సమీపంలోని మహేంద్ర యూనివర్సిటీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. 28వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో క్రికెట్ మ్యాచ్ చూడటానికి రంగానగర్ స్టార్‌లైట్ అపార్టుమెంట్‌లో నివాసముంటున్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లాడు. 29వ తేదీ అర్ధరాత్రి సమయంలో మరో స్నేహితుడు సాయిఅక్షిత్‌తో కలిసి ఐడీపీఎల్ వైపు వేగంగా వస్తున్నాడు. ఓ జిమ్‌వద్దకు రాగానే వేగంగా వెళ్లి డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న రాజ్‌గౌరవ్ తలకు బలమైనగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బండి వెనుక కూర్చున్న సాయిఅక్షిత్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ మేరకు జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ నాయుడు కేసు నమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.

ఒక్కేసి పువ్వేసి..చందమామ

- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- కుత్బుల్లాపూర్‌లో అంబరాన్నంటిన సంబరాలు


తెలుగు యూనివర్సిటీలో బతుకమ్మ ఆడుతున్న ఉద్యోగులు, విద్యార్థినులు


గండిమైసమ్మచౌరస్తాలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి


నిజాంపేట్‌లో సద్దుల బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తెలుగు యూనివర్సిటీలో బతుకమ్మ వేడుకలు

నిజాంపేట్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : పూలతో నిండిన బతుకమ్మను భక్తితో ఆరాధిస్తే కొత్త ఆశలు, సంతోషాలు విజయాలతో నిండుకుంటుందనే విశ్వాసానికి నిదర్శనమే బతుకమ్మ పండుగ అని తెలుగు యూనివర్సిటీ వీసీ ఆచార్య నిత్యానందరావు అన్నారు. బాచుపల్లి సురవరం ప్రతాప్‌రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అయన వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హన్మంతరావు హాజరై ఆడి పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి మణిమాలికగా బతుకమ్మ సాంప్రదాయం నెలకొందని, పూల పరిమళాన్ని వెదజల్లే బతుకమ్మ.. తెలంగాణ పల్లెల్లో భక్తి గీతాల సవ్వడితో మహిళల ఐక్యతకు చిహ్నంగా నిలుస్తుందన్నారు. మహిళా ఉద్యోగులు, విద్యార్థులు ఆటా పాటలతో బతుకమ్మ వేడుకను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో లలితా కళాపీఠం పీఠాధిపతి బి.రాధ, దూర విద్యా కేంద్రం డైరెక్టర్ బీహెచ్ పద్మ ప్రియ, నృత్య శాఖాధిపతి రత్నశ్రీ, ఆర్థికాధికారి సుహాసిని, పరీక్షల నియంత్రణాధికారి ఆదిలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.


బస్సుల్లో తరలుతున్న పొదుపు సంఘాల మహిళలు

పోదాం పద.. బతుకమ్మ ఆటకు

దుండిగల్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాలకు దుండిగల్ మున్సిపాలిటీ నుంచి మూడు బస్సుల్లో పొదుపు సంఘాల మహిళలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న బతుకమ్మ ఆట పాటకు మున్సిపల్ గ్రామాల్లో నుంచి మహిళలు తరలి వెళుతున్నారన్నారు. కార్యక్రమంలో మెప్మా సీఓ మంజుల ఉన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతి

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో విద్యుత్ సమస్యలను పరిష్కారం కోసం ఒకే ఒక్క దరఖాస్తు వచ్చిందని డీసీ నర్సింహ తెలిపారు. వీధి దీపాల ఏర్పాటు కోసం వచ్చిన దరఖాస్తు పరిశీలించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని డీసీ హామీ ఇచ్చారు. గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని డీసీ మల్లారెడ్డి తెలిపారు. సమయం ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు అధికారులంతా దరఖాస్తుదారుల కోసం ఎదురు చూశారు.


ఎస్‌సీఎల్ సాత్‌లో దేవాలయంలో అమ్మ వారి పూజల్లో పాల్గొన్న భక్తులు


పేట్‌బషీరాబాద్‌లోని కట్టమైసమ్మ ఆలయంలో హోమంలో పాల్గొన్న భక్తులు


నిజాంపేట్ గ్రామంలోని దేవాలయంలో హోమంలో పాల్గొన్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

అమ్మలగన్నా.. అమ్మవు నీవే


నిజాంపేట్ ఆలయంలో సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మ వారు

కుత్బుల్లాపూర్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపల్, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధుల్లోని ఆలయాలు, మండపాల వద్ద కుంకుమార్చనలు, హోమాలునిర్వహిస్తున్నారు. ఆయా మండపాల దేవాలయాల్లో నిర్వహించిన పూజల్లో నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి)

కుత్బుల్లాపూర్‌లో ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

ఆలయాల్లో హోమాలు, కుంకుమార్చనలు


దూలపల్లి ఆలయంలో భక్తుల పూజలు


రాజీవ్‌గాంధీ నగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం శ్రమశక్తి అవార్డు గ్రహీత మదన్ గౌడ్‌ను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు


రంగారెడ్డినగర్‌లో పూజల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


శ్రీనివాస్‌నగర్‌లోని అమ్మ వారి మండపంలో పూజల్లో బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి భరత్ సింహారెడ్డి



పేదలకు ఆసరా.. సీఎం రిలీఫ్ ఫండ్ : కూన శ్రీశైలంగౌడ్


బాధిత కుటుంబాలకు ఎల్ఓసీలను అందజేస్తున్న శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. వేముల సత్యనారాయణ, శేఖర్‌గౌడ్, లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన ఆయన జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో మంజూరు చేయించిన ఎల్ఓసీలను షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో కూన శ్రీశైలంగౌడ్ బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, ప్రతీ పేద వాడికి కార్పొరేట్ వైద్యం చేయించుకోవడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు శివకుమార్, రాఘవేంద్ర రావు, కృష్ణ యాదవ్, వేణు, మహేందర్‌రెడ్డి, మక్బుల్, మణికంఠ, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి మృతి

మరో యువకునికి తీవ్రగాయాలు

జీడిమెట్ల, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): క్రికెట్‌మ్యాచ్ చూసి అర్ధరాత్రి బైక్‌పై వేగంగా వెళ్తున్న ఇద్దరు యువకులు డివైడర్‌ను ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలుకాగా ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. జీడిమెట్ల పోలీసుల వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ రుక్మిణీ ఎస్టేట్, ప్రకృతి వనం అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న బోయనాగ రాజు కుమారుడు బోయ రాజ్‌గౌరవ్(19) గండిమైసమ్మ సమీపంలోని మహేంద్ర యూనివర్సిటీలో బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. 28వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో క్రికెట్ మ్యాచ్ చూడటానికి రంగానగర్ స్టార్‌లైట్ అపార్టుమెంట్‌లో నివాసముంటున్న తన స్నేహితుడి ఇంటికి వెళ్లాడు. 29వ తేదీ అర్ధరాత్రి సమయంలో మరో స్నేహితుడు సాయిఅక్షిత్‌తో కలిసి ఐడీపీఎల్ వైపు వేగంగా వస్తున్నాడు. ఓ జిమ్‌వద్దకు రాగానే వేగంగా వెళ్లి డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ ఘటనలో బైక్ నడుపుతున్న రాజ్‌గౌరవ్ తలకు బలమైనగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. బండి వెనుక కూర్చున్న సాయిఅక్షిత్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఈ మేరకు జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ నాయుడు కేసు నమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.



తండ్రి వాచ్‌మన్‌గా పని చేసే అపార్టుమెంట్‌లో కొడుకు దొంగతనాలు

- నిందితుడి అరెస్ట్

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి బాలాజీ నగర్‌లో తండ్రి వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తుండగా కొడుకు అదే అపార్టుమెంట్‌లో దొంగతనాలు చేస్తూ ఏడాదినుంచి పోలీసులకు సవాల్ విసిరిన కేసును కూకట్‌పల్లి పోలీసులు ఛేదించారు. సోమవారం కూకట్‌పల్లి పీఎస్‌లో ఏసీపీ రవి కిరణ్ రెడ్డి, ఎస్‌హెచ్‌ఓ సుబ్బారావు, డీఐ కొండల్‌రావుతో కలిసి డీసీపీ సురేష్ కుమార్ వివరాలు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన యోగేష్ దాకన్ బాలాజీ నిలయం అపార్టుమెంటుకు వాచ్‌మెన్. అతని కుమారుడు ఆర్యన్ యోగేష్(19) గత ఏడాది అదే అపార్టుమెంటులో 29 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించాడు. మూడు రోజుల క్రితం ఆభరణాలు పోయినట్టు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ క్రమంలో సోమవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంతో అదుపులోకి తీసుకున్నారు. అతడి ప్యాంటు జేబులో ఆభరణాలను కొనుగొన్నారు. విచారించగా దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడు. నిందితుడిని కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

